ఈనాడు తమిళనాడు ఆదివారం 20 జనవరి 2019

# ప్రధాన వైద్యశాలల్లో బధిరులకు చికిత్స

## రాష్ట్ర వైద్య శాఖ డైరెక్టర్ సెల్వరాజన్



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న బధిరులు

**టీనగర్, న్యూస్‌టుడే:** రాష్ట్రంలోని ప్రధాన ప్రభుత్వ వైద్యశాలల్లో పుట్టు బధిరులకు కాక్లియర్ పరికరంతో కూడిన శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వైద్య విద్య శాఖ అడిషనల్ డైరెక్టర్ సెల్వరాజన్ తెలిపారు. నగరంలోని శ్రీ రామచంద్ర ఉన్నత విద్య, పరిశోధన కేంద్రంలో ఈ చికిత్స ద్వారా లబ్ధి పొందిన బధిరులు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. ఈ తరహా చికిత్సలను 250 మంది చిన్నారులకు ఉచితంగా అందించిన శ్రీ రామచంద్ర వైద్యశాల యంత్రాంగం సేవలను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ తరహా చికిత్సలను సుమారు 17 ప్రభుత్వ వైద్యకళాశాలలకు చెందిన వైద్యశాలల్లో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్స తర్వాత రోగులకు మాట్లాడడం తదితర అంశాలపై శిక్షణ నివ్వనున్నట్లు తెలిపారు. శ్రీ రామచంద్ర వైద్యశాలకు చెందిన వైద్య నిపుణులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



చికిత్స పొందిన చిన్నారులతో సెల్వరాజన్ తదితరులు